## జాతకం

# కనకపుష్యరాగం ధరిస్తే... ఉద్యోగం వస్తుందా?

పేరు: పి.విజయకుమారి.
పుట్టినతేది: 03-03-1979
పుట్టిన సమయం: ఉదయం 11-55 ని॥
జన్మస్థలం: ప్యాపిలి (మండలం), కర్నూలు జిల్లా

నేను బీ.ఈడీ పూర్తిచేశాను. ప్రస్తుతం ఔట్ సోర్సింగ్‌లో జాబ్ చేస్తున్నాను. నాకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చే అవకాశం ఉందా? లేదా ఇదే జాబ్‌లో కంటిన్యూ అవుతానా? నేను ప్రస్తుతం కనకపుష్యరాగం వుంగరం ధరించాను. ఇది మంచిదేనా?

మీరు పుష్యరాగం ధరించడం వల్ల అంతగా ప్రయోజనం ఉండదు. చాలామంది పుష్యరాగం వల్ల ఉద్యోగం వస్తుందని అనుకుంటారు. అది కొంతవరకు నిజమే. గురుని సంబంధించిన అంశాలను ప్రభావితం చేస్తుంది ఈ రత్నం. కానీ మీకు కావాల్సింది 'నీలం', 'ఎమరాల్డ్ (పచ్చ)'. ఈ రెండు రత్నాలు కలిపి కుడిచేతి మధ్యవేలికి ధరించడం అవసరం. రెండు కలిపి రెండు కేరెట్స్‌పైన (ఒక్కొక్క రత్నం ఒక కేరెట్ చొప్పున) వుండాలి. ఇవి తప్పకుండా మీకు మంచి ఫలితాన్నిస్తాయి. మీకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కూడా బాగానే ఉన్నాయి. అయితే... "శ్రీరామ జయరామ జయ జయ రామ" అని నిత్యం 108 సార్లు పారాయణ చేయిండి. పశ్చిమ దిశ మీకు అంతగా కలిసిరాదు. మీకు ఉత్తరం, ఈశాన్యం, తూర్పు దిశలు కలిసి వస్తాయి. ప్రతి శనివారం ఏదైనా దేవాలయ సందర్శన చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

★★★

పేరు: ముదికుప్పం కిల్లిరాణి
పుట్టినతేది: 09-11-1990
పుట్టిన సమయం: రాత్రి 9-45 ని॥
జన్మస్థలం: ప్రసన్న వెంకటేశ్వరపురం, రామచంద్రాపురం మండలం, చిత్తూరు జిల్లా.

నేను ధరించాల్సిన రత్నం, నేను ఏ ఉద్యోగంలో స్థిరపడతాను, నాకు ఎప్పుడు వివాహం జరుగుతుంది వంటి విషయాలు తెలియజేయగలరు. ప్రస్తుతం నేను బీఎస్సీ రెండవ సంవత్సరం చదువుతున్నాను.

మీరు డైమండ్ (11 సెంట్ల పైన) ను ఎడమచేతి మధ్యవేలికి ధరించాలి. అన్నింటికన్నా ముందు మీరు తీసుకోవాల్సిన నిర్ణయమేమిటంటే మీరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువు పూర్తిచేయడానికి "సుమంతో సుమంతో శ్రీ కార్తవీర్యార్జునాయ నమః" అని నిత్యం పఠించండి. 2013 మే తరువాత మీకు వివాహయోగం ఉన్నది.

★★★

పేరు: రాజ్‌కుమార్ దేశ్‌పాండే
తండ్రి: కీ॥శే॥ సుదర్శన్‌రావు దేశ్‌పాండే
తల్లి: మీరాబాయి దేశ్‌పాండే
పుట్టినతేది: 26-11-1964 (మఘ నక్షత్రం, మీనాక్షజ - జన్మనామం)
పుట్టిన సమయం: 11-05 ని॥ (గురువారం)
జన్మస్థలం: మనియాపల్లి, కొహిర్ మండలం, మెదక్ జిల్లా

నాకు రాజకీయాల్లో భవిష్యత్తు ఉంటుందా? ఉంటే ఎప్పుడు రాజకీయాధికారం లభిస్తుంది. దయచేసి తెలుపగలరు.

మీ భవిష్యత్తులో రాజకీయ యోగం ఏమాత్రం లేదు. మీకు నడిచే దశ రాహులో రాహువు. మీరు చాలా కష్టపడితే తప్ప అనుకున్న గమ్యాన్ని చేరలేరు. మీకు కొన్ని పరిహారాలు అవసరం. డైమండ్ (11 సెంట్లు) ఎడమచేతి మధ్యవేలికి ధరించండి. ప్రతి మంగళవారం దేవాలయ సందర్శన చేయండి. రాహు జపం చేయడం అవసరం. పగడం ధరించినట్లయితే వెంటనే తీసెయ్యండి. దక్షిణం దిశ ఉన్న గృహం మీకు పనికి రాదు.



డా. ఉదుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు

## వివాహం జరిగే సమయం తెలుసుకోవడం ఎలా?

(గతవారం తరువాయి)

ఉత్తరాయణ కాలంలో జన్మించినవారికి నవాంశలో గురువు ఉన్న రాశిలోనికి గాని, గురువుకు 5, 9 స్థానములలోనికి గాని రవి గోచార రీత్యా వచ్చిన నెలలో వివాహం జరుగుతుంది. దక్షిణాయనమందు జన్మించిన వారికి నవాంశలో శుక్రుడున్న రాశిలోనికి గాని, శుక్రునికి 5, 9 స్థానములలోనికి గాని గోచార రవి వచ్చిన నెలలో వివాహం జరుగుతుంది. ఈ విధంగా గురువు యొక్క సంచారాన్ని బట్టి వివాహం జరుగు సంవత్సరం రవి యొక్క సంచారాన్ని బట్టి వివాహం జరుగు నెల నిర్ణయించాలి. తదుపరి చంద్రుని యొక్క గమనమునుసరించి వివాహం జరిగే రోజును నిర్ణయించాలి.

జాతక చక్రం పరిశీలించినప్పుడు ఆలస్య వివాహానికి కారణం తెలుసుకొని తత్సంబంధమైన గ్రహానికి సంబంధించిన పరిహారం చేసినచో దోషాలు తొలగి శీఘ్ర వివాహం జరుగుతుంది. సప్తమ స్థానంపై రాహు, కేతువుల ప్రభావం ఉన్నప్పుడు ఎన్ని వివాహ సంబంధాలు చూసినప్పటికీ వివాహం జరుగదు. కొన్ని సందర్భాల్లో నిశ్చితార్థం జరిగిన తరువాత వివాహం ముందు రోజు కూడా ఏవో కారణాల వలన వాయిదా పడుతుంటాయి. ఇటువంటి వారు కనకదుర్గ అమ్మవారికి 8 శుక్రవారాలు కుంకుమార్చన జరిపిస్తే దోషాలు తొలగిపోతాయి. ముఖ్యంగా వివాహం తొందరగా కావాలని కోరుకునేవారు 8 మంగళవారాలు హనుమాన్ ఆలయంలో స్వామికి 108 తమలపాకులతో అర్చన జరిపించినచో వివాహం కుదురుతుంది. శని గ్రహదోషం వలన వివాహం ఆలస్యం అవుతుంటే తమలపాకులో తేనె పోసి నల్లచీమలకు ఆహారంగా ఉంచినట్లయితే దోషం తొలిగిపోతుంది.

వివాహం ఏదో ఒక కారణం వలన ఆలస్యం అవుతుంటే ఈ క్రింది మంత్రాన్ని ప్రతిరోజు 108 పర్యాయాలు పారాయణ చేయాలి.

*"దేవీంద్రాణి నమస్తుభ్యం దేవేంద్ర ప్రియ భాషిణి సర్వ సౌభాగ్య కార్యేషు సర్వ సౌభాగ్యదాయినీ"*

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ..............................
పుట్టిన తేదీ : ..............................
పుట్టిన సమయం : ......................
పుట్టిన వూరు (మండలం) : .............
ప్రశ్న : ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం'
'సూర్య' ఆదివారం
సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5,
జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,
ఫ్యాక్స్: 040 2360 0024
sunday@suryaa.com